# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 28.04.2025 | 24 క్యారెట్లు 96,215.00 | కిలో వెండి 1,07,787.00 | 32 °C | సంపుటి:3 సంచిక:177

www.vishalabharati.com


## తెలంగాణ సీఎస్‌గా కే రామకృష్ణారావు నియామకం


**ప్రస్తుత సీఎస్ శాంతికుమారి 30న పదవీ విరమణ చేయనున్నారు**



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కే రామకృష్ణారావు నియామకమయ్యారు. ఆయనను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో ఆమె స్థానంలో రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది

..మిగతా 2 లో



# రాష్ట్రానికి నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ వచ్చి ఏడాదిన్నరైంది..
- మాయరోగం వచ్చినట్లయింది
- గోల్‌మాల్ చేయడంలో కాంగ్రెస్‌ను మించినోడు లేడు
- డూప్లికేటు గాంధీలు 420 హామీలిచ్చారు
- కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు బోల్తా పడ్డారు
- మహిళలకు ఉచిత బస్సు.. జుట్లు పట్టుకుని కొట్టుకునేందుకే..
- 2014 పరిస్థితులు మళ్లీ వచ్చాయి
- ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేశా
- జలదృశ్యం వేదికగా టీఆర్ఎస్ ఆవిర్భావం
- ఉద్యమజెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమన్నారు
- రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నాం
- ఇప్పటి నుంచి నేను బయటికి వస్తా..
- అందరి తరపున పోరాడుతా
- ఆపరేషన్ కగార్' వెంటనే ఆపేయండి
- ప్రభుత్వం నక్సలైట్లను చర్చలకు పిలవాలి
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

**తెలంగాణ రాష్ట్రానికి నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలను ఉద్దేశిస్తూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన అందరికీ వందనాలు తెలిపారు. కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం మరొకటి ఉండదని శ్రీరాముడు ఏనాడో చెప్పారని గుర్తు చేశారు. వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలని భావించానని, వలసవాదుల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించేందుకు ఒక్కడినే బయలుదేరానని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ కోసం నేను బయలుదేరిన నాడు కొందరు వెటకారం చేశారన్నారు. అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని కేసీఆర్ వివరించారు.**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆనాడు కాంగ్రెస్ వాళ్లు పదవులు కోసం నాటకాలాడారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చి ఏడాదైంది.. మాయరోగం వచ్చినట్లయిందని వ్యంగ్యంగా అన్నారు. గోల్‌మాల్ చేయడంలో కాంగ్రెస్‌ను మించినోడు లేడని అన్నారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్‌ను మించినోడు లేడని పేర్కొన్నారు. ఉన్న గాంధీలు.. లేని గాంధీలు.. డూప్లికేటు గాంధీలు వచ్చి హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. పెన్షన్లు ఇద్దరికి ఇస్తామని హామీ ఇచ్చి ఏం చేశారు?.. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. విద్యార్థులకు రూ.5 లక్షల గ్యారెంటీ కార్డు ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్నారు.. ఇచ్చారా?.. 420 అబద్ధపు హామీలు ఇచ్చారు..కల్యాణలక్ష్మి రూ.లక్ష సహా తులం బంగారం ఇస్తామన్నారు.. ఇచ్చారా? సిగ్గు లేకుండా ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇచ్చారన్నారు. తెలంగాణలోని అన్ని దేవుళ్లపై ఒట్టు వేశారు.. ఏమైనా చేశారా?..మహిళలకు ఉచిత బస్సు.. జుట్లు పట్టుకుని కొట్టుకునేందుకు పనికొచ్చిందంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేసీఆర్

..మిగతా 2 లో

## కేసీఆర్ మనసంతా విషం

- పదేపదే కాంగ్రెస్ పార్టీని విలన్‌లా చిత్రీకరిస్తున్నారు
- ఆయన వల్లే ధనిక రాష్ట్రం కాస్తా అప్పులపాలైంది
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే కేసీఆర్ విమర్శలు
- రైతుల పట్ల కేసీఆర్ మొసలి కన్నీరు
- కేసీఆర్ కుటుంబానికి వేలాది కోట్ల రూపాయిల ఆస్తులు ఎలా వచ్చాయి
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనసంతా విషం నింపుకుని.. పదేపదే కాంగ్రెస్ పార్టీని విలన్‌లా చిత్రీకరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

..మిగతా 2 లో

## కర్రెగుట్టలో భారీ సొరంగం

- నీటివసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు గుర్తించిన భద్రతా బలగాలు
- ముగ్గురు మహిళా నక్సల్స్ మృతదేహాల గుర్తింపు
- పెద్దఎత్తున పేలుడు సామగ్రి, ఆయుధాలను స్వాధీనం
- కర్రెగుట్టలను అన్నివైపుల చుట్టుముట్టిన భద్రతా బలగాలు



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఛత్తీస్‌గఢ్‌తెలంగాణ బోర్డర్ కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల కోసం భద్రతా దళాల వేట కొనసాగుతోంది. నక్సల్స్ కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఈ క్రమంలో భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా సొరంగ నిర్మాణం ఉంది. కర్రెగుట్టలోని సొరంగం లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లుగా తెలుస్తోంది. కొన్ని నెలల పాటు నక్సల్స్

..మిగతా 2 లో



## బీఆర్ఎస్ సభ అట్టర్ ప్లాప్

- మాటిమాటికి కేసీఆర్ అసహనం
- సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ రాకపోయేది
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకాల పిలుపు
- మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో

## అసెంబ్లీని సొల్లు కబుర్లు అంటారా

- అసెంబ్లీకి రానివాడివి. నువ్వేం నాయకుడివి
- రైతు ఆత్మహత్యలకు కారణం కేసీఆర్
- అధికారం పోయిందనే అక్కసు వెళ్లగక్కారు
- మంత్రి సీతక్క



..మిగతా 2 లో

## ప్రభుత్వ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చన కలెక్టర్ భార్య

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భార్య ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ
- తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు



..మిగతా 2 లో

## రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

22 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

2లో

## తెలంగాణ సీఎస్‌గా కే రామకృష్ణారావు నియామకం

తరువాయి భాగం: ఆగస్టుతో ముగియనున్నది. దాదాపు 12 సంవత్సరాల పాటు ఆర్థికశాఖలో కొనసాగుతూ వచ్చిన ఆయన.. 14 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లను తీర్చిదిద్దారు. ఇందులో 12 పూరిస్థాయి.. మరో రెండు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లను తీర్చిదిద్దారు. తొలిసారిగా 2014 నవంబరు 5న పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కే రామకృష్ణారావు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ కమిషనర్‌గా, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. ఐఐటీ కాన్పూర్‌లో బీటెక్, ఐఐటీ ఢిల్లీలో ఎంటెక్, అమెరికాలోని డ్యూక్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. 2013-14లో ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన ప్రక్రియలోనూ చురుగ్గా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతూ రాగా.. తాజాగా ప్రభుత్వం ఆయనను సీఎస్‌గా నియమించింది.



# కర్రెగుట్టలో భారీ సొరంగం

తరువాయి భాగం

ఈ సొరంగంలోనే తలదాచుకున్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి.

**అన్ని కొండలను చుట్టుముట్టడం**

కర్రెగుట్టలో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి మరింత విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ప్రస్తుతం ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. నక్సల్స్ దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ను కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

జల్లెడ పడుతూ కొండలపైకి : ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, పూజారికాంకేర్, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ జరుగుతోంది. రుద్రారం వరకు 90 కిలో మీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో భద్రతా బలగాలు జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి.

**ముగ్గురి మృతదేహాలు లభ్యం**

అతి కష్టం మీద శనివారం(ఏప్రిల్ 26) సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న భారీ సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా నక్సల్స్ మృతదేహాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం జరిగినప్పటికీ అధికారులు మాత్రం అధికారికంగా నిర్ధరించలేదు.

# కేసీఆర్ మనసంతా విషం



తరువాయి భాగం

మండిపడ్డారు. ఎల్కతుర్తి బహిరంగ సభ వేదిక పై నుంచి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్‌తోపాటు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీనే విలన్ అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి ఆదివారం హైదరాబాద్‌లో స్పందించారు. తమ ప్రభుత్వం ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే చెప్పొచ్చునన్నారు.

కేసీఆర్ ఏమైనా మంచి సూచనలు ఇస్తారనుకున్నామని తెలిపారు. కానీ కేసీఆర్‌లో ఉక్రోషం తప్ప వేరేమీ కనిపించ లేదన్నారు. కేసీఆర్ వల్లే ధనిక రాష్ట్రం కాస్తా అప్పులపాలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులున్నా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణను కొల్లగొట్టి లూటీ చేశారు కాబట్టే కేసీఆర్ ఓడిపోయారు ఆరోపించారు. కేసీఆర్ చేసిన పనులు అసెంబ్లీ సాక్షిగా చెబుదామనుకున్నాం.. కానీ కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని ఈ సందర్భంగా పొంగులేటి గుర్తు చేశారు.

కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని చెప్పారు. ఉద్దేశ పూర్వకంగానే కాంగ్రెస్‌పై కేసీఆర్ విమర్శలు చేశారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల పట్ల కేసీఆర్ మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వరి వేస్తే ఉరే అన్నది మీరు కాదా అంటూ కేసీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సూటిగా ప్రశ్నించారు. తమ మంచి పాలన చూసి కేసీఆర్ తట్టుకోలేకపోతున్నారని వ్యంగ్యంగా అన్నారు. తమ ప్రభుత్వంలో సర్పంచ్‌లు రూపాయి పని కూడా చేయలేదు..ఆ సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వని పాపం బీఆర్ఎస్‌దేనని పొంగులేటి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబానికి వేలాది కోట్ల రూపాయిల ఆస్తులు ఎలా వచ్చాయంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేతను పొంగులేటి నిలదీశారు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు కేసీఆర్ కి ఉందా? అన్ని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌తో మొగుడు, పెళ్ళాలు మాట్లాడుకోకుండా చేశారని మండిపడ్డారు. మొగుడు ,పెళ్ళాల మధ్య, అన్నదమ్ముల మధ్య మాట్లాడుకున్న విషయాలు సైతం కేసీఆర్ విన్నారని చెప్పారు. జడ్జిల ఫోన్ సంభాషణలు కూడా విన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నెరవేరిస్తుందన్నారు. కేసీఆర్ పథకాల్లో ఒక్కటి కూడా మేం ఆపలేదని చెప్పారు. అసెంబ్లీ ఎప్పుడు పెట్టమంటే అప్పుడు పెడతామన్నారు.అందుకు తేదీలను డిసైడ్ చేయమని కేసీఆర్‌కి సవాలు విసిరారు. అభివృద్ధిపై చర్చించడానికి కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇప్పటికి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే మాట్లాడుతారని విమర్శించారు. కేసీఆర్ ఏమైనా నిధులు ఉంచితే కదా..మేం పంచేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామన్నారు. మిషన్ భగీరథ పేరుతో రూ. 39వేల కోట్లను కొల్లగొట్టారని విమర్శించారు. సన్నబియ్యం పేదలకి ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇన్ని మంచి పనులు చేస్తున్నా కేసీఆర్ మెచ్చుకోవడం లేదన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే కాళేశ్వరం కుప్పకూలిందని ఆయన గుర్తు చేశారు.

# అసెంబ్లీని సొల్లు కబుర్లు అంటారా

- అసెంబ్లీకి రానివాడివి. నువ్వేం నాయకుడివి
- రైతు ఆత్మహత్యలకు కారణం కేసీఆర్
- అధికారం పోయిందనే అక్కసు వెళ్లగక్కారు
- మంత్రి సీతక్క

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించింది. అసెంబ్లీకి రానివాడివి. నువ్వేం నాయకుడివంటూ కేసీఆర్‌పై మండిపడ్డారు. అసెంబ్లీ సొల్లు కబుర్లు అయితే మీ బచ్చగాళ్లని ఎందుకు పంపుతున్నావంటూ నిలదీశారు. రాష్ట్రం ఆగమైందని కేసీఆర్ అంటున్నాడు.. నియంత వచ్చి మొసలి కన్నీళ్లు కారుస్తున్నాడు.. చెరువులు, వాగులు,ప్రభుత్వ కాలువలు మూసేసి కేసీఆర్ సభ పెట్టాడంటూ ఎద్దేవా చేశారు. రూ. 60 వేల కోట్ల కరెంట్ బకాయిలు పెట్టాడంటూ కేసీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలకు కారణం కేసీఆర్ అని అన్నారు. పోలీసులను సైతం కేసీఆర్ బెదిరిస్తున్నారన్నారు. కేసీఆర్ అంత నీచంగా పోలీసులను ఎవరు అవమాన పరచలేదన్నారు. ఫాం హౌజ్ దగ్గర పోలీసులను కాపలా పెట్టిన వ్యక్తి కేసీఆర్.. అధికారం పోయిందనే అక్కసు వెళ్లగక్కారని విమర్శించారు. అధికారం పోయిందనే బాధ తప్పా ప్రజలపై కేసీఆర్‌కి ప్రేమ లేదన్నారు. రజతోత్సవ సభలో పార్టీ విజయాలు మాట్లాడతారా? ప్రభుత్వంపై దుమ్ము పోస్తారా? అంటూ కేసీఆర్ వ్యాఖ్యలపై సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డలకి ఉచిత బస్సు ఇస్తే దానిపై విమర్శలా? చేస్తారా? అంటూ మండిపడ్డారు. ఉచిత బస్సు వాడుకోవడం వల్ల నెలకి ప్రతి మహిళలకు దాదాపు రూ. 4 వేలు మిగులుతున్నాయన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చన కలెక్టర్ భార్య

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భార్య ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ
- తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడానికి వెనుకాడుతున్న తరుణంలో, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తన భార్య ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రిని ఎంచుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని కలిగించడానికి ఆయన ఒక ఉదాహరణగా నిలిచారు.కలెక్టర్ భార్య విజయకు శనివారం రాత్రి ప్రసవ నొప్పి రావడంతో ఆమెను గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సిసెక్షన్ సర్జరీ నిర్వహించి మగ బిడ్డకు జన్మనిచ్చారని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, నియోనాటాలజిస్టులు హాజరయ్యారు. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.కలెక్టర్ తన భార్య విజయను ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని ప్రినేటల్ చెకప్‌ల కోసం పంపారు. కోయ శ్రీ హర్ష ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (IAS) అధికారి, 2017 UPSC సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్ ఇండియా 6 ర్యాంక్ సాధించారు. ఆయన NIT జంషెడ్‌పూర్ నుండి ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పట్టా పొందారు.

# బీఆర్ఎస్ సభ అట్టర్ ఫ్లాప్

- మాటిమాటికి కేసీఆర్ అసహనం
- సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ రాకపోయేది
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకాల పిలుపు
- మంత్రి పొన్నం ప్రభాకర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ సభ అట్టర్ ఫ్లాప్ అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. సభ ఫెయిల్‌ను పక్కదారి పట్టించేందుకు పోలీసులపై నెపం నెడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోనియా గాంధీ లేకపోతే కేసీఆర్ చెరువుల నీళ్లు తాగినా తెలంగాణ రాక పోయేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ విలన్ అనే మాటల్ని వెనక్కి తీసుకోవాలంటూ కేసీఆర్‌ను ఆయన డిమాండ్ చేశారు. స్పీచ్ మధ్యలో మాటిమాటికి కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. కింది నుండి సీఎం సీఎం అంటున్నారు.. కానీ ఎవర్ని అంటున్నారో తెలియదని ఎద్దేవా చేశారు. బీసీలకు బీఆర్ఎస్ పార్టీలో గౌరవమే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# పహల్గామ్‌లో ఘటన ఎంతగానో బాధించింది

- ఉగ్రదాడి చిత్రాలను చూస్తుంటే ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతోంది
- దాడి పిరికిపందల చర్య
- బాధితులకు న్యాయం చేస్తానని హామి..
- మన్ కీ బాత్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడి
- బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి
- ఉగ్రవాద దాడిని అందరూ తీవ్రంగా ఖండించారు.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రతి నెలా చివరి ఆదివారం తన మనసులోని భావాలను రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ ద్వారా ప్రజలతో పంచుకుంటూ ఉంటారు ప్రధాని నరేంద్ర మోదీ. ఆదివారం ప్రధానంగా పహల్గాం ఉగ్రదాడి ఘటన గురించే ప్రసంగించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన తన మనసును ఎంతగానో బాధించిందని.. దేశంలోని ప్రతి పౌరుడు ఆ బాధ అనుభవిస్తున్నారని అన్నారు. ఈ దాడిలో ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఉగ్రదాడి చిత్రాలను చూస్తుంటే ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతోందని ఆక్రోశం వెలిబుచ్చారు. ఈ దాడి పిరికిపందల చర్య అని అన్నారు.

**ఓర్వలేకే కుట్ర చేశారు..**

ఆదివారం ప్రధాని నరేంద్ర మన్ కీ బాత్‌లో పహల్గా దాడి గురించి మాట్లాడుతూ, "కాశ్మీర్‌లో గత కొన్నేళ్ళ నుంచి పాఠశాలలు, కళాశాలు విద్యార్థులతో కళకళలాడుతున్నాయి. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు సృష్టించబడుతున్నాయి. తిరిగి శాంతియుత వాతావరణం కనిపించడం మొదలైంది. ఇది చూసి దేశ శత్రువులు, జమ్మూ కాశ్మీర్ శత్రువులు ఓర్వలేకపోయారు. మళ్లీ అంతా నాశనం చేయాలని పెద్ద కుట్రను అమలు చేశారు. ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ పోరులో దేశ ఐక్యత, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే అతిపెద్ద బలం. ఈ ఐక్యతే ఆధారం. దేశం ఈ సవాలును ఎదుర్కోవడానికి సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలి. ఒక్కటిగా మారాలి. ఈ దారుణ విషాదం తర్వాత దేశం మొత్తం ఒకే గొంతుకై మాట్లాడుతోంది. ప్రపంచం మనవైపే చూస్తోంది" అని అన్నారు.

**బాధితులకు న్యాయం చేస్తానని హామి..**

మిత్రులారా, ఈ ఉగ్రవాద దాడి తర్వాత, ప్రపంచం నలుమూలల నుంచి నిరంతరం సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకులు కూడా నాకు ఫోన్ చేశారు. లేఖలు రాశారు. సందేశాలు కూడా పంపారు. ఈ దారుణమైన ఉగ్రవాద దాడిని అందరూ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు వారు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులకు ప్రపంచం అండగా నిలుస్తోంది. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని నేను మరోసారి హామీ ఇస్తున్నాను.

# ఈడీ నోటీసులు.. సమయం కోరిన మహేష్ బాబు

- సినిమా షూటింగ్ కారణంగా రాలేను
- ఈడీ అధికారులకు ఓ మెయిల్ ద్వారా విజ్ఞప్తి
- సురానా గ్రూప్ సంబంధిత కేసు విషయంలో మహేష్ కు నోటీసులు
- సాయి సూర్య డెవలపర్స్ నుంచి పెద్ద ఎత్తున డబ్బులు తీసుకున్నా మహేష్

విశాలభారతి,స్టేట్ బ్యూరో;

ఈడీ అధికారులు సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌తో పాటు ఇండస్ట్రీస్ ఎండి నరేంద్ర సురానా ఇంట్లో సోదాలు నిర్వహించారు. భారీగా నగదు .. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సురానా పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవులకు పాల్పడినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. సాయి సూర్య, సురానా కేసుకు సంబంధించి ఈడీ అధికారులు సూపర్ స్టార్ మహేష్ బాబుకు నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నెల 28వ తేదీన ఈడీ ఎదుట హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆ నోటీసుల ప్రకారం మహేష్ బాబు నేడు ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మహేష్ బాబు ఈడీ అధికారులకు ఓ విజ్ఞప్తి చేశారు. సినిమా షూటింగ్ కారణంగా తాను సోమవారం విచారణకు హాజరు కాలేనని స్పష్టం చేశారు. మరో తేదీ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీ అధికారులకు ఓ మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈడీ అధికారులు మహేష్ బాబు విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని సమయం ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.వివిధ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన కేసులో రియల్ఎస్టేట్ సంస్థ సురానా గ్రూప్, దాని అనుబంధ సంస్థలు సాయిసూర్య డెవలపర్స్, ఆర్యవన్ ఎనర్జీలపై చెన్నైవిభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించారు. సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌తో పాటు ఇండస్ట్రీస్ ఎండీ నరేంద్ర ఇంట్లో కూడా సోదాలు చేశారు. భారీగా నగదు .. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సురానా గ్రూపు పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. సురానా అనుబంధ కంపెనీ సాయి సూర్య డెవలపర్స్ సతీష్ ఇంట్లో కూడా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రమోషన్స్ కింద సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్, సాయి సూర్య డెవలపర్స్ కంపెనీల నుండి మహేష్ బాబు పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రూ. 3.4 కోట్ల నగదు, రూ. 2.5 కోట్లు ఆర్‌టీజీఎస్ ద్వారా.. మొత్తం రూ. 5.9 కోట్లు తీసుకున్నారని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే మహేష్‌కు ఈడీ అధికారులు నోటీసులు పంపారు. ఏప్రిల్ 28వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు.



# రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

- 22 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్
- 7 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ఆదివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు 22 జిల్లాలకు ఆరెంజ్, ఏడు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.అలాగే, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రంలో రెండురోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడుతుందని.. బుధవారం నుంచి రెండురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
28.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో పహల్గాం లో హిందువులపై జరిగిన ఉగ్రవాద్దుల దాడిని ఖండిస్తూ ఆదివారం సాయంత్రం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్ర వాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 27 మంది ఆత్మకు శాంతి చేకూరాలని, దాడిలో తీవ్రంగా గాయపడిన 12 మంది త్వరగా కోలుకోవాలని కోరారు, భారతదేశంలో నివ సిస్తున్న పాకిస్తాన్ వాసులను వెంటనే దేశం నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్మార్గపు పనులను చేస్తున్న పాకిస్తాన్ దేశాన్ని కూకటి వేళ్ళతో తొల గించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా వామపక్ష నాయకులు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తాము ఏ కార్య చరణకైనా చేయడానికి ముందుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి, మణెమ్మ రామలింగం, బుర్ర సురేష్, బాటసింగారం రైతు సహకార సంఘం డైరెక్టర్ గంట శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర సెక్రెటరీ పాలడుగు నాగార్జున, మాజీ కోఆప్షన్ మెంబర్ శంకరయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అనుబంధ సంఘ నాయకులు ప్రదీప్, వాసు, కిరణ్ గౌడ్,అశోక్ తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- **బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ**
- **బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం**

**మునుగోడు,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం వరంగల్ బహిరంగ సభకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో శ్రేణులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ఆమరణదీక్ష చేసి మరణం అం చులవరకు వెళ్లి తెలంగాణ ను సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో పది సంవ త్సరాల అద్భుతమైన పాలను అందించారని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించారని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు అమలు చేశారని అన్నారు. ఆసరా పెన్షన్ లను 500 నుండి 2 వేలకు పెంచారని అన్నారు. కాని నేడు కాంగ్రెస్ ప్ర భుత్వం లో రైతులకు రైతుబంధు అందడం లేదని, రుణ మాఫీ చాలామంది రైతులకు ఇవ్వ లేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు పెడితే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈద శరత్ బాబు ఎడవెల్లి సురేష్ నకరికంటి మురళి కృష్ణ దొమ్మాటి శ్రీను పందుల పాపయ్య వట్టి కోటి నరసింహ రేవెల్లి సైదులు పందుల సురేష్ బండారు శ్రీనివాస్ శ్రీశైలం శంకర్ తదితరు లు పాల్గొన్నారు




# భారతదేశంలో ఉగ్రవాదాన్ని అణచివేయాలి

- **ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు నివాళులు**

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:** మతం ఆధారంగా హిందువులని కచ్చితం గా నిర్ధారణ చేసుకొని కాశ్మీర్ పహల్గామ్ లో అమాయకులైన 26 మంది హిందువుల ను కాల్చి చంపిన మతోన్మాద ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు ర్యాలీలో పాల్గొని కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. పెద్ద అంబర్ పేట 9వ వార్డులో మాజీ మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి మహిళలు పురుషులు చిన్నారులు వందల సంఖ్యలో పాల్గొని పహల్గాం దాడిలో మరణించిన 26 మందికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కాశ్మీర్ లోని పహల్గామ్ యాత్రికుల పైన విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చిన ఉగ్రవాదుల చర్య పిరికి పంద చర్య అని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రాణ నష్టాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని, కాశ్మీర్ లో శాంతి ని నెలకొల్పాలని కోరారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి మాస్ స్టెప్పులు .. కారు టాప్పై కూర్చొని స్టెప్పులు

**విశాల భారతి,స్టేట్ బ్యూరో;** పరిచయం అక్కర్లేని పేరు. ఆయన ఏది చేసిన అదో మ్యాజిక్కే. దాదాపు 75 ఏళ్ల వయసులోనూ ఆయన ఉత్సాహం పద్దెనిమిదేళ్ల యువకుడిలా ఉంటుంది. పూలమ్మిన, పాలమ్మిన అంటూ ఆయన చేసే హంగామా అంతా ఇంతా కాదు. ఆయన జీవితంలో చిన్నప్పటి నుంచి ఎలా ఎదిగారో చెబుతూ ఎప్పడు ఏ వేదిక మీద అవకాశం దొరికిన ఈ వ్యాఖ్యలు చెబుతూనే ఉంటారు.తాజాగా బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తుంకుంట మున్సిపాలిటీ కేంద్రంలో గులాబీ జెండాను మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆవిష్కరించారు. శామీర్పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా నుంచి చలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభకు బయలుదేరుతున్న వాహనాలకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. పార్టీ శ్రేణులతో కలిసి భారీ కాన్వాయ్తో వరంగల్ సభకు ఆయన బయలుదేరారు. పార్టీ శ్రేణులను ఉత్సాహపరచడానికి కారు పై కప్పు ఎక్కి మల్లారెడ్డి తనదైన స్టైల్లో స్టెప్పు వేశారు. దీంతో ఆయనతో పాటు వేరే కార్లలలో ఉన్న శ్రేణులు కూడా ఉల్లాసంగా గడిపారు. మధ్యలో బీఆర్ఎస్ శ్రేణులు మల్లారెడ్డి కారును ఆపి ఆయనతో మాట్లాడారు. అనంతరం వారంతా కలిసి వరంగల్లో జరిగే బీఆర్ఎస్ సభకు బయలుదేరి వెళ్లారు.



# రాష్ట్రానికి నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ



**తరువాయి భాగం**

తనదైన ప్రశ్నలను సంధించారు. బీఆర్ఎస్పై అడ్డదిడ్డమైన మాటలు మాట్లాడుతూ.. చేయాల్సిన పనులు చేయట్లేదని.. కాంగ్రెస్ను నమ్మి ప్రజలు బోల్తా పడ్డారన్నారు.

బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఆనాడు తెలంగాణ పదం ఎత్తకుండా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేశామని చెప్పారు. తెలంగాణ ఇవ్వకుండా 14 ఏళ్ల పాటు వేధించారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ మెడలు వంచేందుకు కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశానని కేసీఆర్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో మంత్రి పదవులకు సైతం రాజీనామాలు చేశామన్నారు. దేశంలో ఉన్న అనేక పార్టీలను సైతం కూడగట్టామని తెలిపారు.ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ గొంతు పట్టుకున్నామని చెప్పారు. విధిలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ దిగి వచ్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత.. రాష్ట్రాన్ని బాగు చేసేందుకు నడుం బిగించామని.. అందులోభాగం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేశాన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కొత్తగా కట్టుకున్నామని.. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలు సైతం చేపట్టామని వివరించారు. రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నామని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడా లేని రైతుబంధు అమలు చేశామన్నారు. తెలంగాణ వస్తే కరెంట్ రాదన్నారు.. కానీ ప్రత్యేక రాష్ట్రంలో అద్భుతంగా ఉచిత కరెంట్ అందించామని కేసీఆర్ పేర్కొన్నారు.

అద్భుతమైన తెలంగాణను నిర్మించుకుంటూ వచ్చామని.. తెలంగాణ రాక ముందు రైతులను పట్టించుకునే నాథుడే లేడన్నారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతుల దగ్గర ధాన్యం సేకరించామని చెప్పారు. ఎవరు అడగకపోయినా తెలంగాణ చెరువుల్లో చేపలు పెంచామన్నారు. లక్షలాది గొర్రెలు పంపిణీ చేశామని చెప్పారు. ఎప్పుడూ లేని విధంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. ఐటీ రంగంలో 7 లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలు వచ్చాయని.. అలాగే రాష్ట్రంలో తెలంగాణలో 3 నుంచి 33 మెడికల్ కాలేజీకు పెంచామని వివరించారు.

**ఇప్పటి నుంచి నేను బయటికి వస్తా.**

అందరి తరపున పోరాడుతానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. 1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశానని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జల దృశ్యం వేదికగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను, 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసునని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకుని కూర్చుకున్నాని ఆనాటి దృశ్యాలను గుర్తు చేశారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారని ధ్వజమెత్తారు.

**2014 పరిస్థితులు మళ్లీ వచ్చాయి**

భూముల ధరలు ఎందుకు తగ్గాయి, నీళ్లు ఎక్కడికి పోయాయని కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వడ్లు కొనే దిక్కు లేదు, కల్లాల్లో రైతులు ఏడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన చెందారు. పేదలు వేసుకున్న గుడిసెలను హైడ్రా పేరుతో కూల్చుతున్నారని, ఆనాడు చెరువుల్లో పూడికలు తీసిన బుల్డోజర్లు ఇవాళ ఇళ్లను కూలుస్తున్నాయని అన్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇంత ఆగమైపోతుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదని, ఇన్నాళ్లు చూశాను, ఏడాదిన్నర పూర్తయ్యింది ఇంకెప్పుడు చేస్తారని అడిగారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తెలివితో పని చేయాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో మళ్లీ అక్కడే సాధించాలని అన్నారు. మాట్లాడితే బీఆర్ఎస్ పై నిందలు వేస్తున్నారని ఆగ్రహించారు. భూములు అమ్మొచ్చు.. అభివృద్ధి చేయొచ్చు కానీ యూనివర్సిటీ బూములు అమ్ముతారా అని కేసీఆర్ ప్రశ్నించారు.

**పోలీసులకు వార్నింగ్**

వైఎస్ఆర్ తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నేను రద్దు చేయలేదని కేసీఆర్ అన్నారు. ఎవరు తెచ్చినా బాగున్న పథకాన్ని కొనసాగించాలని చెప్పానని గుర్తు చేశారు. పేరు కూడా మార్చకుండా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కొనసాగించామని తెలిపారు. బీఆర్ఎస్ సభ పెట్టుకుంటే ఆటంకాలు సృష్టించారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించిన వారిపై పోలీసు కేసులు పెడుతున్నారని, ప్రజలపై కేసులు పెడుతున్న పోలీసులు గుర్తించుకోవాలి. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, ఆపటం ఎవరితరం కాదని హెచ్చరించారు. పోలీసులకు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ లీగల్ సెల్ అండగా ఉందని హామీ ఇచ్చారు.

**ఆపరేషన్ కగార్' వెంటనే ఆపేయండి**

**- ప్రభుత్వం నక్సలైట్లను చర్చలకు పిలవాలి**

కేంద్రప్రభుత్వం కగార్ అనే ఆపరేషన్ పేరుమీద ఛత్తీస్గఢ్లో యువకులను, గిరిజనులను ఊచకోచ కోస్తున్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. దానిని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. చర్చలకు పిలవాలని నక్సలైట్లు కోరుతున్నారన్న ఆయన వాళ్ల విజ్ఞప్తి మేరకు చర్చలని ఆహ్వానించాలన్నారు. బలగాలు ఉన్నాయని అందరినీ చంపుకుంటూ పోతే ప్రజస్వామ్యం అనిపించుకోదని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడారు. ఆపరేషన్ కగార్ ఆపాలని తీర్మానం చేసి దిల్లీకి పంపుదామని కార్యకర్తల నుద్దేశించి ఆయన ప్రసంగించారు.

**తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది**

తన కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదన్న ఆయన ఇన్నాళ్లు చూశాను, ఏడాదిన్నర పూర్తయ్యింది, ఇంకెప్పుడు చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి రూ.10 వేల కోట్లకు పైగా ఆదాయం పెంచిందని కేసీఆర్ గుర్తుచేశారు. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయని ఆక్షేపించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
28.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### బదులు తీర్చుకున్న బెంగళూరు.. ఢిల్లీపై అద్భుతమైన విజయం

అరుణ్ జైట్లీ స్టేడియంలో నిన్న ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ)ను ఓడించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) సొంతమైదానంలో ఇంతకుముందు ఆ జట్టు చేతిలో కలిగిన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది. డీసీ నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఆర్‌సీబీ 18.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.కృనాల్ పాండ్యా ఆల్‌రౌండ్ (47 బంతుల్లో 73 నాటౌట్; 1/28) మెరుపులకు తోడు విరాట్ కోహ్లీ (47 బంతుల్లో 51) మరో హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఇక, మోస్తరు ఛేదనతో బరిలోకి దిగిన బెంగళూరుకు ప్రారంభంలోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. 4 ఓవర్లు ముగిసేసరికి బెంగళూరు 3 వికెట్లు కోల్పోయి కేవలం 26 రన్స్ మాత్రమే చేసింది. డీసీ కెప్టెన్ అక్షర్ పటేల్... ఒకే ఓవర్లో బెతెల్ (12)తో పాటు పడిక్కల్ (0)ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కరుణ్ మెరుపు త్రో తో ఆర్‌సీబీ సారథి రజత్ పాటీదార్ (6) రనౌట్ అయ్యాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన కృనాల్ పాండ్యా.. కోహ్లీతో కలిసి బెంగళూరు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. డీసీ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో 12 ఓవర్లకూ ఆర్‌సీబీ స్కోరు 78/3గానే ఉంది. కానీ, ముకేశ్ 13వ ఓవర్ నుంచి కృనాల్ గేర్ మార్చాడు. ఆ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అతడు... కుల్దీప్ ఓవర్లోనూ ఓ సిక్స్ కొట్టాడు. అక్షర్ బౌలింగ్‌లో బౌండరీతో కృనాల్ అర్ధ శతకం పూర్తయింది. కోహ్లీ కూడా వరుసగా మూడో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అయితే, బెంగళూరు విజయానికి 18 పరుగుల దూరంలో కోహ్లీ నిష్క్రమించినా కృనాల్, డేవిడ్ (19 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశారు.



# పహల్గాం ఉగ్రదాడి అమానవీయం

- జమ్ము కాశ్మీర్ ప్రజలకు భారత పౌర సమాజం అండగా ఉంటుంది

**తిరుమలగిరి, విశాలభారతి:**

జమ్ము కాశ్మీర్ పహల్గాం యాత్రికుల పై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి మరణహోమం అమానవీయమని ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ ఆదివారం రాత్రి తొండ గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించారు. అనాగరిక చర్య, ఉగ్రవాదులు కేవలం హిందువుల లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బ తీసేందుకేనని స్పష్టమవుతుందని ఇది ముమ్మాటికి పిరికిపంద చర్య అని స్పష్టం చేశారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పర్యటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజలకు నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తిపిరాల శ్రీకాంత్ , మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఎగ్బాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎల్లముల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హననం రాజ్యాంగ విరుద్ధం

- ఆపరేషన్ కగార్ ను విరమించుకోవాలి
- శాంతి చర్చలు ప్రారంభించాలి
- అడవులను ఆదాని,అంబానీలకు కట్టబెట్టే కుట్రలు మానుకోవాలి

**నల్గొండ, విశాలభారతి:**



చత్తీస్గడ్ లోని కర్రెగుట్టలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేయాలని,శాంతిని నెలకొల్పాలని, చర్చలు జరపాలని, వామపక్ష పార్టీల నాయకులు, సామాజిక ప్రజా సంఘాల నేతలు కేంద్రాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ మారణకాండ కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు, సిపి(ఐ) ఎం పార్టీ ప్రతినిధి చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పనిగట్టుకొని హింసకు తెరలేపడం, మారణహోమం సృష్టించడం భారతదేశం ఆటవిక రాజ్యం కాదన్నారు. ఈ దేశంలోని అడవులలో నిక్షిప్తమై ఉన్న విలువైన ఖనిజ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను అంతం చేయడానికి పూనుకున్నదని వారన్నారు.అడవులను కాపాడుతున్న ఆదివాసీలను ఏరివేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్, సిపియుఎస్ఐ జిల్లా కార్యదర్శి గద్దపాటి సురేందర్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ,బొమ్మ పాల అశోక్,టీఎస్యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి పాల్గొన్నారు.

# డ్రైనేజీ పంచాయతీ.. ఓ వ్యక్తి మృతి

- ప్రాణాల మీదకు వచ్చిన డ్రైనేజీ పంచాయతీ
- యాచారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



డ్రైనేజీ విషయంలో పక్కింటి వారి తో గొడవ జరిగిన ఘర్షణ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తుండగా హోంగార్డు తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయిన ఘటన ఆదివారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు , యాచారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని గున్గల్, గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకటేష్ (36) హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హోంగార్డుగా గత కొన్ని ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇంటి ముందు అండర్ డ్రైనేజీ సమస్య పై పక్కింటి వారు ప్రశాంత్, పవన్ మరియు యాదమ్మతో ఉదయం గొడవ జరిగిందని ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి హోంగార్డు వెంకటేష్ ఛాతీ మీద బలంగా కొట్టారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి , ఛాతీలో అసౌకర్యంగా ఉందని ఇబ్రహీంపట్నం లోని లిమ్స్ ఆసుపత్రికి వెళ్ళగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్ళాలని వైద్యులు సూచించారు. వనస్థలిపురం లోని ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా వెంకటేష్ మార్గమధ్యంలో మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వెంకటేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




# మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- ధాన్యం వెంటనే తరలించాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు

**సూర్యాపేట,విశాలభారతి:**

మోడల్ పాఠశాల అడ్మిషన్ల కొరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు. ఆదివారం సూర్యాపేట మండలం ఇమాం పేట మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్య తలెత్తకుండా పారదర్శకంగా మోడల్ పాఠశాల ప్రవేశాలను నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు.

అనంతరం ఇమాంపేట ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని,కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇమాంపేట కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు 3150 క్వింటాల ధాన్యం, కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి 5518 క్వింటాల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని, తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. తదుపరి పెన్ పహాడ్ మండలంలోని వెంకట సాయి రైస్ ఇండస్ట్రీస్,సూర్యాపేట లోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్ లను కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ధాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, సెంటర్ ఇన్చార్జిలు పద్మ,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ ఫంక్షన్ హాలులో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెంచ్ ప్రెస్, పవర్ లిఫ్ట్ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు రెండు లక్షల రూపాయల సొంత నగదు తో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రస్థాయి పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. నేటితరం యువత మొబైల్ ఫోన్లు, డ్రగ్స్, బెట్టింగ్లు, రీల్స్ అంటూ తమ విలువైన యవ్వనాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యం నుండే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అరవ రామకృష్ణ, వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు రేణుక, రిష్వంత్ రెడ్డి, షకీల్, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భర్త కొలువులో భార్య...

- అనారోగ్యంతో విధులకు అటెండర్ గైర్హాజరు
- అతని స్థానంలో భార్య విధులు
- ప్రతీరోజు బయోమెట్రిక్ వేసివెళ్తున్న వైనం
- సుమారు ఆరు నెలలుగా సాగుతున్న తంతు
- జిల్లాలోని ఓ ప్రభుత్వ కళాశాలలో ఆలస్యంగా వెలుగులోకి
- ప్రిన్సిపల్ అండదండలు ఉన్నట్లు ఆరోపణలు

**విశాల భారతి, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**

భర్త పేరిట కొలువు,కానీ నౌకరి చేసేది మాత్రం భార్య.ఇదీ ఓ ప్రభుత్వ కళాశాలలో సాగుతున్న తంతు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఓ ప్రభుత్వ కళాశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి అనారోగ్యం బారిన పడటంతో అతడికి బదులు అతని భార్య పని చేస్తోంది.సుమారు ఆరు నెలలుగా అతడు విధులకు గైర్హాజరు అవుతూ ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం మాత్రం కళాశాలకు వచ్చి బయోమెట్రిక్ వేసివెళ్తున్నాడు.దీంతో ప్రతినెలా అతని పేరిట పూర్తి వేతనం జారీ అవుతుంది.ఈ విషయం కళాశాల మొత్తం గుప్పుముంటున్నా పట్టించుకునే పరిస్థితుల్లో ఎవరూ లేరని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇందుకు ప్రిన్సిపల్ అండదండలు ఉండడమే కారణంగా చెప్పుకుంటున్నారు.

**ప్రిన్సిపల్ తీరుపై ఆరోపణలు...**

అటెండర్ విధులకు గైర్హాజరు అవుతూ అతడికి బదులు అతని భార్య విధులకు హాజరవడం విమర్శలకు దారితీస్తోంది. అతడు అనారోగ్యం బారిన పడితే సిక్ లీవ్ పెట్టొచ్చు కదా అనే వాదనలు వినిపిస్తున్నాయి.సిక్ లీవ్ పెట్టకుండా ప్రతీరోజు ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ వేసి వెళ్తూ నెలనెలా పూర్తి వేతనం అందుకోవడం వెనుక మతలాబు ఏంటన్న చర్చ జరుగుతోంది.వీటన్నిటికీ ప్రిన్సిపల్ అండదండలు ఉండటమే కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే కిందిస్థాయి సిబ్బంది కూడా పట్టించుకోకుండా గుడ్డిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఒక పక్క ఉద్యోగాల కోసం యువత అష్టకష్టాలు పడుతుంటే ఒకరికి బదులు మరొకరితో పనులు చేయిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై పలువురు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదొక్కటే కాకుండా కళాశాలలో పనిచేస్తున్న కొందరు లెక్చరర్ల తీరుపై విద్యార్థులు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.ఇలా అన్ని విషయాల్లో ప్రిన్సిపల్ ఉదాసీనంగా వ్యవహరించడంతో కళాశాల అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పుతోందని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు ఏవిధంగా స్పందిస్తారో? ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

# లారీలో పట్టుబడిన 30 కేజీల గంజాయి

- లారీ తో పాటు, ముగ్గురు వ్యక్తుల అరెస్ట్
- గంజాయి విలువ 15 లక్షలు లారీ విలువ 20 లక్షలు

**మణుగూరు, విశాలభారతి:**



భద్రాచలం ఐటిసి కంపెనీ పార్కింగ్ యాడ్ లో లారీలోంచి 30 కేజీల గంజాయిని హైదరాబాద్ కు చెందిన ఎస్ టి ఎఫ్ బి టీం ఎక్సైజ్ పోలీసులు ఆదివారం నాడు స్వాధీనం చేసుకున్నారు. ఐటిసి పేపర్ మిల్లు కోసం అవసరమైన ముడి సరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్ ఎక్కించుకొని భద్రాచలం తీసుకు వచ్చాడు. ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై నాగరాజు మిగతా సభ్యులు కలిసి ఐ టి సి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా అందులో 30 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. డ్రైవర్ శివ తో పాటు గంజ్ ఒరిస్సాకు చెందినటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రాచలం లో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ 20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.



# బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు బయలుదేరిన నేతలు

- ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి;**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ నుండి భారత రాష్ట్ర సమితి 25వ రజోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభకు ఆదివారం ఉదయం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ చెక్ పోస్ట్ వద్ద రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి గులాబీ జెండాను ఎగురవేసిన దండెం రాంరెడ్డి తదనంతరం పెద్ద అంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్ వద్ద రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో పాటు భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జ క్యామ మల్లేష్ తో కలిసి గులాబీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి, వేలాది కార్యకర్తలతో, వందలాది కార్లతో భారీ ర్యాలీగా వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ స్థలికి బయలుదేరడం జరిగింది,ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
28.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## 'పాకిస్థాన్ రత్న'... సిద్ధరామయ్యపై బీజేపీ ఫైర్

పాకిస్థాన్‌తో యుద్ధం వద్దంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపాయి. తాను పాకిస్థాన్‌తో యుద్ధానికి అనుకూలం కాదంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆర్.అశోక స్పందిస్తూ... సిద్ధరామయ్యను 'పాకిస్థాన్ రత్న'గా అభివర్ణించారు. "మీ అవివేకపు, అర్థరహిత వ్యాఖ్యలతో మీరు రాత్రికి రాత్రే పాకిస్థాన్‌లో ఫేమస్ అయిపోయారు" అని ఎద్దేవా చేశారు.సిద్ధరామయ్య వ్యాఖ్యలపై సొంత పార్టీ నేతల నుంచి కూడా భిన్న స్వరాలు వినిపించాయి. కాంగ్రెస్ నేత హెచ్‌ఆర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, "ఇది సిద్ధరామయ్య వ్యక్తిగత ప్రకటన, కాంగ్రెస్ పార్టీ వైఖరి కాదు. ఇలాంటి వ్యక్తిగత ప్రకటనలు చేయాలనుకుంటే, పార్టీకి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి చేయవచ్చు. పాక్ కు వ్యతిరేకంగా దేశమంతా ఏకతాటిపై నిలవాలని రాహుల్ గాంధీ తదితరులు పిలుపునిచ్చారు. దాన్ని పాటించకుండా వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం చాలా తప్పు" అని అన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాత్రం సీఎం వ్యాఖ్యలపై స్పందించడానికి నిరాకరించారు. "ఉగ్రదాడిపై కాంగ్రెస్ పార్టీ ఒక వైఖరి తీసుకుంది. సీఎం ఏమన్నారో నేను వ్యాఖ్యానించదలచుకోలేదు. మీరే ఆయన్ను అడగాలి" అని తెలివిగా బదులిచ్చారు.





# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**సైదాపూర్, విశాలభారతి:**

సైదాపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 86 87 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 39 సంవత్సరాల తర్వాత ఒక చోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చదివినబడి , నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ , చదువుతో వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల విద్యా బోధనలను గుర్తుచేసుకొని వారిని కొనియాడారు. ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అప్పటి ఉపాధ్యాయులు కొత్త మల్లారెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, తిరుపతయ్య,పూర్వ విద్యార్థులు చాడ వెంకట్ రెడ్డి, కాయిత రాములు,దొనికెన వెంకటస్వామి,దొనికెన వెంకటేశ్వర్లు,చందా రమేష్, మాడెపు రమేష్,లక్ష్మణ్, వర్ధరాజు, రవి, తిరుపతయ్య, సుధాకర్, జగన్నాథ రెడ్డి, సదయ్య పాల్గొన్నారు.



# చిర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**కీసర,విశాలభారతి:**

చిర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారినీ దర్శించుకున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి.పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ మల్లరపు లక్ష్మీ నారాయణ.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం మహా మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ చైర్మన్.ఈ సంధర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు రావడం జరిగింది అని అన్నారు .ఈ వార్షిక బ్రహ్మోత్సవాలకు నలుమూలల నుండి ప్రజలు ఇంకా వస్తున్నారు ఇక్కడ భక్తుల సౌకర్యాల కోసం ఆలయ చైర్మన్ తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బర్లపాటి అరవింద్,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ అలుపెరుగని పోరాటం

**సూర్యాపేట,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ అలుపెరుగని పోరాటం చేశారని, తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఉద్యమం నడిపించారని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. వరంగల్ లో జరుగుతున్న బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు 45 వ వార్డు నుండి వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో 100 మంది పార్టీ నాయకులు, కార్య కర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకులు తెలంగాణను నిర్లక్ష్యం చేసి, తెలంగాణను ఎడారిగా మార్చిన వేళ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ఆమరణదీక్ష చేసి మరణం అంచులవరకు వెళ్లి తెలంగాణ ను సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో పది సంవత్సరాల అద్భుతమైన పాలను అందించారని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించారని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు అమలు చేశారని అన్నారు. ఆసరా పెన్షన్ లను 500 నుండి 2 వేలకు పెంచారని అన్నారు. కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు రైతుబంధు అందడం లేదని, రుణమాఫి చాలామంది రైతులకు ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు పెడితే బిఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ సలిం, ఎంఎ రషీద్, వుల్లి రామాచారి, సురేందర్ రెడ్డి, బద్దం రాజిరెడ్డి, పగిల్ల మల్లా రెడ్డి, పొన్నాల ముక్తారెడ్డి, మిర్యాల శివకుమార్, కృష్ణా రెడ్డి, రవ్వ రాంబాబు, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, కళ్యాణ్, భిక్షం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభకు తరలిన భీమ్‌గల్ శ్రేణులు

**బాల్కొండ,విశాలభరతి**

భారత రాష్ట్ర సమితి రజతోత్సవం వరంగల్ బహిరంగ సభకు భీమ్‌గల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య ఆధ్వర్యంలో శ్రేణులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ 25 ఏండ్ల భారత రాష్ట్ర సమితి ప్రస్థానం సందర్భంగా బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నేతృత్వంలో వరంగల్ సభకు వెళ్లడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఉన్న ప్రేమకు ఈ సభ నిదర్శనం అన్నారు.సభకు అన్ని గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని పేర్కొన్నారు. సభకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మకుండా బీఆర్ఎస్ పార్టీపై ఉన్న ప్రేమను చూపించడం జరిగిందని తెలిపారు.సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.భీమ్‌గల్ మండలంలోని 27 గ్రామాలు,మున్సిపాలిటీ లోని 12 వార్డుల్లో నుండి 14 బస్సుల్లో వెయ్యి మందిని సభకు తరలించినట్టు నర్సయ్య `తెలిపారు.



# హైమాక్స్ లైట్స్ ఏర్పాటు

**బాల్కొండ,విశాలభారతి**

భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్ సహకారంతో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు. గ్రామంలో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించాలని గ్రామానికి చెందిన నాయకులు ముత్యాల సునిల్ కుమార్ ను కోరారు. స్పందించిన ఆయన మూడు పోల్స్ తో పాటు 18 హైమాక్స్ లైట్లను సమకూర్చడం జరిగింది. గ్రామంలో ఆదివారం వాటిని వివిధ ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేయించారు.హైమాక్స్ లైట్స్ ఏర్పాటుకు సహకరించిన ముత్యాల సునిల్ కుమార్ కు గ్రామానికి చెందిన నాయకులు భోజగౌడ్,బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు సేపూర్ చరణ్ గౌడ్,బొర్రన్న,గంగాధర్,సుదర్శన్ గౌడ్,రెడ్డి ,భూమేశ్వర్,స్వామి స్థానిక నాయకులు,కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.





# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

- **వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం.**

**సూర్యాపేట,విశాలభారతి:**

జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద ఆదివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ 6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, రీజియన్
సెక్రటరీ యమా సంతోష్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐఈసి రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, జడ్సీ మాడుగుల మణికంఠ, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, మంచాల శ్రీనివాస్, ఓరుగంటి సంతోష్, దాతలు చందా వెంకన్న, కందగట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హిందుత్వాన్ని బలోపేతం చేయాలి

**బాల్కొండ,విశాలభారతి:**

రాష్ట్రంలో హిందుత్వాన్ని బలోపేతం చేయడం ద్వారా రానున్న రోజుల్లో బీజేపీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కనికరం మధు అన్నారు. ఆదివారం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు,మండల సంఘటన ప్రభరి నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.కాశ్మీర్ లో తీవ్రవాదులు జరిపిన దాడుల్లో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.పార్టీ బలోపేతం కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించారు.క్లిష్ట పరిస్థితి ఎదుర్కొంటున్న దేశానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.హిందువులను రక్షించు కోవడానికి హిందువులు కులాలను పక్కన పెట్టి ఏకం అవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై ఏడవ వార్డ్ కు చెందిన ఎండీ హుస్సేన్ బీజేపీ లో చేరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర్ నర్సయ్య, సంధ్య రాజు,లక్ష్మణ్ గౌడ్,చిన్ని నర్సయ్య, నవీన్,పెంబర్తి హరి ప్రసాద్,దయ ప్రవీణ్,నర్సయ్య, యాదవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# భీమ్‌గల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

**బాల్కొండ,విశాలభారతి:**

భీమ్‌గల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ లో టెర్రరిస్ట్ లు హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపడాన్ని ఖండించారు.కాల్పుల్లో చనిపోయిన వారి ఆత్మలకు భగవంతుడు శాంతి చేకూర్చాలన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. పాకిస్తాన్ కు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలతో మార్మోగింది. అంగడి బజారు లోని ఆర్యవైశ్య సంఘం నుండి సుదర్శన్ టాకీస్ ప్రధాన రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లాభిషెట్టి సురేష్, మండల అధ్యక్షులు భైరయ్య, ఉపాధ్యక్షులు జీ. సుదర్శన్, సెక్రటరీ నవత శ్రీనివాస్,బాలకిషన్,పల్లికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**దేవరుప్పల, విశాలభారతి:**

సింగరాజు పల్లి గ్రామం ప్రధానచౌరస్తా నుండి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ముందుగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు రజతోత్సవ బహిరంగ సభకు భారీగా వెళుతున్నామని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను,వైఫల్యాలను బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్ వరంగల్ సభలో ఎండగట్టబోతున్నారని,కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలుకు నోచుకోలేదని సభలో కేసీఆర్ ప్రశ్నించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
28.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# పహల్గం ఉగ్రదాడి దురదృష్టకరం

- పాకిస్తాన్ కు బుద్ధి చెప్పి ఉగ్రవాదాన్ని అంతం చేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**బోడుప్పల్ ,విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 323వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పాల్గంలో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ధైర్యంగా ఎదుర్కొనే దమ్ము లేక పాకిస్తాన్ ఉగ్రవాదుల ముసుగులో అమాయకమైన భారతీయులపై దాడి చేయడం దురదృష్టకరమని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకొని ఉగ్రవాదాన్ని అంతమందించాలని నత్తి మైసయ్య అన్నారు అదేవిధంగా అమరులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో భూపతి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య, బండారి సాయి,ఏసు రాజు,చిల్ల అంజయ్య,నవరపు బయన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధి గ్రామపంచాయతీలో ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు జాబితా సర్వే నిర్వహించారు. పేరూరు చింతూరు, అయ్యవారిపేట, గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను వెరిఫికేషన్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి విజయ, ఏ ఈ ఉపేందర్, పేరూరు పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.



# రంగుపడితే అక్రమం సక్రమం అయితదా..?

## జిహెచ్ఎంసి కమీషనర్ సాబ్? జరా దేఖో జీ?

- అక్రమ నిర్మాణం అని తెలిసిన టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు ఎందుకు తీసుంటాలేరో?
- కళ్ళుండి కబోధుల్లా నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- జోనల్ సిటీ ప్లానర్ అధికారి ఆదేశాలు ఇచ్చిన సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరా?



నోటీసులు ఇవ్వకముందు అక్రమ నిర్మాణం



నోటీసులు ఇచ్చాక పనులు ఆగని రంగు వేసిన అక్రమ నిర్మాణం.

**ఎల్బ్ నగర్, విశాలభారతి:**
ఎల్బ్ నగర్ జోనల్ పరిధిలో సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేకంగా అక్రమార్జన మీదే శ్రద్ద పెట్టరానిపిస్తున్నది.. అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులొచ్చిన ఇదిగో అదిగో అని కాలయాపన చేస్తున్నారు. తప్ప ఆ అక్రమాల నిర్మాణాలపై చర్యలు సూన్యం,సరూర్నగర్ సర్కిల్ పరిధిలోని అనుమతులు లేని వాణిజ్య (కమర్శియల్ )నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అయినా అధికారులు నామమాత్రపు నోటీసులతో అక్రమ నిర్మాణ దారులు రెచ్చిపోతున్నారు. అన్నీ తెలిసినా ఎందుకో పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న విమర్శలు టౌన్ ప్లానింగ్ అధికారులపై వినిపిస్తున్నాయి.
సరూర్నగర్ సర్కిల్ కొత్తపేట డివిజన్ లో కామినేని ఎదురుగ బాలాజీ మెస్ పక్కన మెయిన్ రోడ్డుకు ఎలాంటి అనుమతులు లేకుండా భారీ కమర్షియల్ భవనాన్ని కడుతున్నా పలుమార్లు పిర్యాదులు వచ్చిన ఇదిగో వెళ్తున్నాం. నోటీసులు ఇచ్చాం అంటూ కాలయాపన చేస్తున్నారు. తప్ప చర్యలు మాత్రం కనప చటంలేదు. ఇక్కడ నిర్మిస్తున్న నిర్మాణానికి లోపల పనులు మొదలు కూడా కావు కానీ బయట మాత్రం కొత్త సినిమా హీరోలా రంగు దిద్దుకుంటున్నాయి.
ఇలాంటి అక్రమాలకు అధికారులపై ప్రతిరోజు ఉన్నతాధికారులకు పిర్యాదులు అందుతున్నా, పలు వార్తాపత్రికల్లో, వార్తా కథనాలు వెలువడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎటు చూసిన భారీ అక్రమ, బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకి ఎలా అనుమతులు ఇస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా. ఇలాంటి నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ అక్రమాలపై చర్యలు తీసుకొని జి. హెచ్ యమ్ సి ఆదాయానికి గండి పడకుండా చూడాలని ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వాటికి సహకరిస్తున్న టౌనప్లానింగ్ అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**(అసలు ఈ అక్రమ నిర్మాణం వెనుక ఉండి నడిపిస్తున్న సూత్రదారులు, పాత్రదారులు ఎవ్వరు? కథనం రేపటి సంచిక లో )**

కథనం రేపటి సంచిక లో



# అమావాస్య అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్ ,విశాలభారతి;**
ఐవిఫ్ మహిళ విభాగ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూ ఢిల్లీ అడ్వైజరీ బోర్డ్ సెంట్రల్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త ధర్మపత్ని అమృతమ్మ ఆత్మకు శాంతి కలగాలని అమావాస్య సందర్భంగా నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలోకెలా అన్నదానం మహా గొప్పదని అన్నారు. అనంతరం కొత్త పేట లో ఐవిఫ్ మహిళ విభాగ్ ప్రధాన కార్యదర్శి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న ప్రెసిడెంట్ చందా భాగ్య లక్ష్మి,కోశాధికారి శేగు నళిని కుమారి, చీఫ్ అడ్వైజర్ కలకొండ మణిమాల, అడిషనల్ కోశాధికారి పోలా అర్చన,సేవాదళ్ చైర్ పర్సన్ పద్మ, పద్మజ,ఈసీ మెంబెర్స్ గోలి సరిత ,బొడ్ల భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పిల్లల సదస్సు

**కూకట్ పల్లి, విశాలభారతి:**
జవహర్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి రిషికేశ్ రెడ్డి అధ్యక్షతన జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రోగ్రాం కన్వీనర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ సమక్షంలో జవహర్ బాల్ మంచ్ రాష్ట్రస్థాయి పిల్లల శిక్షణ సదస్సును గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.జవహర్ బాల్ మంచ్ జాతీయ అధ్యక్షులు జి. వి హరి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జవహర్ బాల్ మంచ్ జాతీయ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఫెన్ రస్సెల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో మొట్టమొదటి జవహర్ బాల్ మంచ్ తెలంగాణ పిల్లల కమిటీలకు ఎన్నికలు నిర్వహించి జాబితాను ప్రకటించారు. పిల్లల కమిటీ అధ్యక్షులు గా సంతోష్, వైస్ ప్రెసిడెంట్ పునీత్, అంబటి సుచరిత ను ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యంగా రాజ్యాంగం వాటి లక్ష్యాలు ఆశయాలు స్ఫూర్తిని, పంచాయతీరాజ్ వ్యవస్థ,స్థానిక సంస్థలు,పర్సనాలిటీ మరియు స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాల మీద పిల్లలకు అవగాహన కోసం ఒక రోజంతా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్ బాల్ మంచి పిల్లల యొక్క లక్ష్యాన్ని చేరుకోవడానికి ఒక సంధానకర్తలాగా పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు రిషికేశ్ రెడ్డి తెలిపారు.తితిలి యూనిట్ లోని 200 పైగా పిల్లలు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోఆర్డినేటర్లు శివరాజ్, ప్రవీణ్ బాబు,కిరణ్, అంబటి తులసి, రాంబాయి, అభిషేక్, సాయి కృష్ణ, బాల్య నాయక్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్లు సైదేశ్వర రావు,సుదర్శన్, సునీల్, విదుర్ చావ్లా,కోదరి వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిపల్లిలో చైన్ స్నాచింగ్

- నాలుగు తులాల మంగళ సూత్రం చోరీ.

**కీసర,విశాల భారతి:**
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి యాదగిరిపల్లి లో చైన్ స్నాచింగ్ జరిగింది. ద్విచక్ర వాహనంపై కీసర నుండి యాదగిరి పల్లకి వెళ్తున్న చింతల పద్మ మేడలో నుండి 4 తులాల మంగళ సూత్రం ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగుడు. మంగళ సూత్రం ముక్కలుగా అయింది దొంగతనం జరిగిన చోటే పద్మ ఆమె భర్త ఇద్దరు కలిసి మంగళ సూత్రం ముక్కలు ఏమైనా కింద పడి పోయి ఉంటాయా అని వెతుకుతున్నారు.అదే సమయంలో అటుగా బైక్ పై వెళ్తున్న వ్యక్తి వారి దగ్గరకు వచ్చి ఏమైంది అని అడిగాడు. ఇంతలో పద్మ దంపతులకు మా మంగళ సూత్రం ఎత్తుకెళ్లింది రెడ్ కలర్ టీ షర్ట్ అతను నువు ఒకేలా ఉన్నావ్ అని గట్టిగా నిలదీశారు.ఒక్కసారి బైక్ పై ఉన్న వ్యక్తి భయపడి అక్కడి నుండి వెళ్ళిపోయాడు.మంగళ సూత్రం ఎత్తుకెళ్ళింది ఇతనే అయి ఉంటాడు అని కీసర వరకు ఆ బైక్ ను వెంబడించారు. దొంగ దొంగ అని అరుస్తుండడంతో చివరికి కీసరలో రోడ్డుపై ఉన్న కొందరు వ్యక్తులు అట్టి బైక్ పై వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారు.రోడ్డు మీద పెనుగులాటలో బైక్ పై వచ్చిన వ్యక్తిని కొట్టారు.అనంతరం బాధితురాలు ఆ వ్యక్తిని తీసుకొని కీసర పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు. కీసర సి ఐ తెలిపి వివరాలు ఈ విధంగా ఉన్నాయి బాధితురాలు రోడ్డుపై పట్టుకుంది వాస్తవమే కానీ అతను దొంగ కాదు నిర్ధారించిన పోలీసులు.చైన్ స్నాచింగ్ ఎలా జరిగింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.



# ఫహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసన

- కెపిహెచ్బి వాకర్స్ అండ్ యోగ అసోసియేషన్ సభ్యుల నిరసన ర్యాలీ

**కూకట్ పల్లి, విశాలభారతి:**
కాశ్మీర్ ఫహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ 'కెపిహెచ్బి వాకర్స్ అండ్ యోగ' అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పోత్తూరు వేణుగోపాల్ చౌదరి ఆధ్వర్యంలో యోగా కుటుంబ సభ్యులందరూ భారత ప్రభుత్వానికి భారత సైన్యానికి ఉగ్రదాడిలో అసువులు బాసిన కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఫోరంమాల నుంచి 4వ ఫేస్ మీదుగా 5వ ఫేస్ పార్క్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా గురువు పొత్తూరు వేణుగోపాల్ చౌదరి మాట్లాడుతూ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను త్వరగా పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు.దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో KPHB కాలనీ వాకర్స్ & యోగ సభ్యులు,జగన్ గురూజీ శిష్య బృందం,ఫిఫ్త్ ఫేస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కట్టా నరసింగరావు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్

- ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య

**నూతనకల్, విశాలభారతి:**
చత్తీస్ ఘడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో కర్రె గుట్ట లో గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదని, ఆ ప్రాంతంలో ఉన్న సాయుధ బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా నూతనకల్ మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేషోజు మధు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గడ్డం శ్యామ్, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మంతటి భూపాల్ రెడ్డి, గడ్డం పాపయ్య, పులుసు మహేష్, గుణగంటి శ్రీను,బయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలు వెంటనే వెళ్లిపోవాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి;**
ఆటోనగర్ లోని మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్క్ (దీర్ పార్క్) మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జమ్మూ & కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి , కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ పిరికిపంద చర్యను ఖండిస్తూ, పాక్ ఉగ్రదాడికి భారత్ తగిన మూల్యం చెల్లిస్తుందని, ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా కూడా పాకిస్థాన్ ను దెబ్బతీసేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమవుతుందని, కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా హైదరాబాద్ లోనే కాకుండా రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ వలసవాదులను గుర్తించి వెంటనే వెనక్కి పంపించాలని వారు తెలిపారు,ఈ కార్యక్రమం లో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





డబుల్ ఇస్మార్ట్ సినిమా తర్వాత పూరి జగన్నాథ్ నుంచి సినిమా అంటే సాధారణంగా ప్రేక్షకులు పెద్దగా పట్టించుకునే వారు కాదు. కానీ ఆయన తమిళ్ స్టార్ నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతిని ఒప్పించి సినిమాను చేసేందుకు రెడీ అయ్యాడు. 'బెగ్గర్' అనే టైటిల్‌తో విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ సినిమా కన్ఫర్మ్ అయింది. ఏ క్షణంలో అయినా సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కావచ్చు. కేవలం మూడు నెలల్లోనే సినిమా షూటింగ్‌ను పూర్తి చేస్తానంటూ పూరి జగన్నాథ్ సన్నిహితులతో చెప్పాడని సమాచారం అందుతోంది. విజయ్ సేతుపతి నుంచి వైవిధ్యభరిత సినిమాలు, పాత్రలను ఆశించే వారు మెచ్చే విధంగా బెగ్గర్ సినిమా ఉంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ రూపొందించబోతున్న బెగ్గర్ సినిమా కోసం ఇప్పటికే సీనియర్ హీరోయిన్ టబును ఎంపిక చేశారు. ఆ తర్వాత రాధిక ఆప్టే ని ఎంపిక చేశారనే వార్తలు వచ్చాయి. తెలుగులో రాధిక ఆప్టే గతంలో నటించి మెప్పించింది. విజయ్ సేతుపతి సినిమాలో ఆమె నటిస్తున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షించడం ఖాయం అని అంతా ధీమాగా ఉన్నారు. వీరిద్దరు మాత్రమే కాకుండా మరో హీరోయిన్‌ను ఈ సినిమాలో నటింపజేసేందుకు గాను చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మూడవ హీరోయిన్ నివేదా థామస్ ను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. కథలో టబు, రాధిక ఆప్టే పాత్రలు కీలకంగా ఉండబోతున్నాయని, కథ మొత్తం విజయ్ సేతుపతి, ఆ ఇద్దరు హీరోయిన్స్ చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. అయితే ఆ ఇద్దరిలో ఏ ఒక్కరూ విజయ్ సేతుపతికి జోడీగా కనిపించబోవడం లేదని, నివేదా థామస్‌ను విజయ్ సేతుపతికి జోడీగా నటింపజేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాలకు నివేదా థామస్ దూరంగా ఉంటూ వస్తోంది. ఆమె నటించిన 35 సినిమా విమర్శలకు ప్రశంసలు దక్కించుకుంది. నటనతో మెప్పించిన నివేదా ఈ పెద్ద ఆఫర్‌ను సొంతం చేసుకుని ఉంటుంది. జూన్ నుంచి షూటింగ్ ప్రారంభం కాబోతున్న ఈ సినిమాలో నివేదా థామస్ లుక్ విభిన్నంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా అంటే ఒకప్పుడు మినిమం గ్యారెంటీ అనే నమ్మకం ఉండేది. కానీ ఇస్మార్ట్ శంకర్‌కి ముందు చాలా సినిమాలతో నిరాశ పరచడంతో పాటు, ఇటీవల వచ్చిన లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచడంతో పూరి సినిమాలంటే ఆసక్తి తగ్గింది. అయితే ఈసారి విజయ్ సేతుపతితో సినిమాను మొదలు పెట్టబోతున్న నేపథ్యంలో కచ్చితంగా మ్యాటర్ ఉంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. పాన్ ఇండియా రేంజ్ మూవీగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు పూరి జగన్నాథ్ తీసుకు రాబోతున్నాడు. ఇదే ఏడాదిలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా షూటింగ్ స్పీడ్‌గా జరగనుంది. సినిమా గురించి పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి.



## రకుల్ సొగసు చూడ తరమా..!

రకుల్ ప్రీత్ సింగ్ మళ్లీ బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోలకు సైతం డేట్లు ఇవ్వలేనంత బిజీగా సినిమాలు చేసిన విషయం తెల్సిందే. ఈమె కోసం నెలల తరబడి వెయిట్ చేసిన హీరోలు కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు అంటే అతిశయోక్తి లేదు. అలాంటి స్టార్‌డం దక్కించుకున్న రకుల్ ప్రీత్ సింగ్ తక్కువ సమయంలోనే టాలీవుడ్‌కి దూరం అయింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గడంతో బాలీవుడ్‌లో ప్రయత్నాలు చేసింది. అయితే బాలీవుడ్‌లో వరుసగా ఆఫర్లు దక్కినా లక్ కలిసి రాకపోవడంతో అక్కడ కూడా ప్రస్తుతం పెద్దగా ఆఫర్లు లేవు. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె జోరు తగ్గడం లేదు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఈమె దే దే ప్యార్ దే 2 సినిమాలో నటిస్తోంది. 2019లో వచ్చిన దే దే ప్యార్ దే సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో సీక్వెల్‌పై అంచనాలు ఉన్నాయి. మొదటి పార్ట్‌లో రకుల్ ప్రీత్ సింగ్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. అంతే కాకుండా రకుల్ అందాన్ని చూపించేందుకు కూడా స్కోప్ దక్కింది. ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్‌కి పెద్దగా క్రేజ్ లేదు. అయినా కూడా రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూనే ఉంటాయి. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈమె సొంతం అంటూ ఉంటారు. అందుకే ఈమెను అత్యధికులు అభిమానిస్తూ ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు ఏకంగా 2.5 కోట్ల మంది ఫాలోవర్స్ ఉన్న విషయం తెల్సిందే. తాజాగా ఈమె HT సిటీ షోస్టాపర్స్ అనే డిజిటల్ మ్యాగజైన్ కోసం ఫోటో షూట్ ఇచ్చింది. ఆ ఫోటో షూట్‌లో ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రకుల్ సొగసు చూడ తరమా అన్నట్లుగా ఈ పోటోలు ఉన్నాయి. అందమైన రకుల్ ప్రీత్ సింగ్ అంతకు మించిన అందమైన ఔట్ ఫిట్ ధరించి, ఒక పెయింటింగ్ మాదిరిగా ఫోజ్ ఇస్తే ఎలా ఉంటుందో అలాగే ఈ ఫోటోలో ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇంతటి అందగత్తెకు టాలీవుడ్‌లో రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ పలువురు సోషల్ మీడియా ద్వారా అసహనం వ్యక్తం చేస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ అందాల ఆరబోత కెరీర్ ఆరంభంతో పోల్చితే ఏమాత్రం తగ్గలేదని కూడా కొందరు అభిమానులు కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో 2011లో కేరటం సినిమాతో అడుగు పెట్టిన రకుల్ ప్రీత్ సింగ్‌కి 2013లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌తో మంచి గుర్తింపు లభించింది. సందీప్ కిషన్ హీరోగా నటించిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో రకుల్ ప్రీత్ సింగ్ క్రేజ్ అమాతం పెరిగింది. టాలీవుడ్‌లో మహేష్ బాబు, ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్, నాగ చైతన్య, రవితేజ, రామ్, మంచు మనోజ్, గోపీచంద్ వంటి స్టార్స్‌తో సినిమాల్లో నటించింది. కోలీవుడ్‌లోనూ ఈమె పలువురు స్టార్ హీరోలకు జోడీగా నటించి మెప్పించింది. అందం విషయంలో ఏమాత్రం తగ్గని ఈ అమ్మడు ముందు ముందు మళ్లీ ఈ అమ్మడు బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.